దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
మంగళవారం । 21 । జూలై । 2026

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

### - 27 మంది లబ్ధిదారులకు నెలకు సరిపడా సరుకులు



**తొలి సమయం – దంతాలపల్లి, జులై 20:**
టీబీ ముక్త్ భారత్ పోషణ అభియాన్ లో భాగంగా దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్, డి.ఎం & హెచ్.వో, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి సహకారంతో రెండు మండలాలకు చెందిన 27 మంది టిబి రోగులకు ఒక నెలకు సరిపడా కిట్లు ఇచ్చారు. కిట్ లోని వస్తువులు:1కిలో కందిపప్పు, 1కిలో గోధుమపిండి, 1కిలో సన్ ఫ్లవర్ ఆయిల్, 200గ్రా మిల్క్ మేకర్, 2 ప్రోటీన్ పౌడర్లు, 4 గుడ్లు. డిప్యూటీ డిఎం & హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ఎంపీడీవో అప్సర్ పాష, వైద్యాధికారి డాక్టర్ టి. కవిత చేతుల మీదుగా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ టీబీ భయపడే జబ్బు కాదు, నయమయ్యే జబ్బు. మందులతో పాటు పోషకాహారం తప్పనిసరి అన్నారు. అందరి సహకారంతో టీబీ రహిత సమాజం నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. చందు, సి.హెచ్.ఓ సంజీవరావు, టి.బి హెచ్ వి సాయి కృష్ణ, సూపర్వైజర్లు, సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు చైతన్య గీతం.. ఎస్పీ డా. శబరిష్ చేతుల మీదుగా పాట ఆవిష్కరణ



**తొలి సమయం మహబూబాబాద్, 20 జూలై 2026**
సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మత్తు వ్యసనంపై యువతలో అవగాహన కల్పించేందుకు ప్రముఖ గేయ రచయిత మీర్జా మునవర్ బేగ్ రచించిన ప్రత్యేక చైతన్య గీతాన్ని సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. శబరిష్ (ఐపీఎస్) చేతుల మీదుగా ఆవిష్కరించి విడుదల చేశారు.ఈ సందర్భంగా మీర్జా మునవర్ బేగ్ మాట్లాడుతూ, నేటి సమాజంలో డ్రగ్స్ వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుందని అన్నారు. మత్తు పదార్థాలు తాత్కాలిక ఆనందాన్ని కలిగించినా, జీవితాంతం తీరని బాధను మిగులుస్తాయని పేర్కొన్నారు. డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని, ఒక భవిష్యత్తును, చివరకు సమాజాన్నే నాశనం చేసే ప్రమాదకర వ్యసనమని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ చైతన్య గీతం ప్రతి యువకుడిలో బాధ్యతను పెంపొందించి, డ్రగ్స్కు దూరంగా ఉండేలా ప్రేరణనిస్తుందని, అలాగే తల్లిదండ్రుల్లో ధైర్యం, ఆశలను నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పాటను తన అధికారిక యూట్యూబ్ ఛానెల్లో విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ఈ గీతం ఒక అవగాహన ఉద్యమంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

# గూడూరులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష

### సర్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



**తొలి సమయం కొత్తగూడ 20 జూలై 2026**
గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు, వెరిఫికేషన్ ప్రక్రియను గ్రామంలోని అన్ని బీఎల్వోలతో (లు) కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్ములు నాయక్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటర్ల జాబితాలోని వివరాలు కచ్చితంగా ఉండేలా లు ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులేకుండా రూపొందేందుకు క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించడం అవసరమని తెలిపారు.ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ కోమల, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యుడు పత్యం వెంకన్న, లు మరియు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా ధృవీకరణ తదితర అంశాలపై లకు అవసరమైన సూచనలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ సర్ ప్రోగ్రాం ఇన్‌చార్జిగా వజ్జ సారయ్య నియామకం



**తొలి సమయం కొత్తగూడ 20 జూలై 2026**
కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాం మండల ఇన్‌చార్జిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వజ్జ సారయ్యను పార్టీ అధిష్ఠానం నియమించింది. పార్టీ కోసం దీర్ఘకాలంగా అంకితభావంతో పని చేస్తున్న నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.వజ్జ సారయ్య గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. 2006 నుంచి 2009 వరకు ఎన్నికల ఇన్‌చార్జిగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, అనంతరం గత 17 సంవత్సరాలుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో విశేష పాత్ర పోషించారు.పార్టీ క్లిష్ట పరిస్థితుల్లోనూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడిగా సారయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన నాయకత్వంలో మండలంలో 23 మంది సర్పంచులు విజయం సాధించగా, రాష్ట్ర మంత్రి సీతక్క విజయానికి కొత్తగూడ మండలం నుంచి అత్యధిక మెజార్టీ సాధించడంలోనూ కీలక పాత్ర పోషించిన నాయకులలో వజ్జ సారయ్య ఒకరని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.పార్టీ పట్ల నిబద్ధతతో సేవలందించిన నాయకుడికి ప్రోగ్రాం మండల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం సరైన నిర్ణయమని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నియామకంతో రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్

### ఆగస్టు 29 వరకు దరఖాస్తుల స్వీకరణ



**తొలి సమయం కొత్తగూడ 20 జూలై 2026**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ () ఆధ్వర్యంలో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్ఎస్‌సీ (), ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు టాస్ డైరెక్టర్ కె. లింగయ్య ఉత్తర్వులు జారీ చేశారు.నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 29 నుంచి ఆగస్టు 29, 2026 వరకు ప్రవేశ దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్, మీ–సేవ, టీజీ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తులను సమర్పించుకోవచ్చు.ప్రవేశాల షెడ్యూల్: నోటిఫికేషన్ విడుదల: 29 జూన్ 2026ప్రాస్పెక్టస్, దరఖాస్తుల జారీ: 29 జూన్ నుంచి 29 ఆగస్టు 2026 వరకునిర్ణీత రుసుముతో దరఖాస్తుల స్వీకరణ: 28 జూలై 2026 వరకుఆలస్య రుసుముతో దరఖాస్తుల స్వీకరణ: 29 జూలై నుంచి 29 ఆగస్టు 2026 వరకుజిల్లా విద్యాధికారులు ఈ ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని టాస్ డైరెక్టర్ ఆదేశించారు. పత్రికలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నిర్వహించే సమావేశాల్లో పాఠశాల విద్య, వయోజన విద్య, సమగ్ర శిక్ష, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (), స్వయం సహాయక సంఘాల () అధికారులు పాల్గొని ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని కోరారు.పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ విద్యను మధ్యలో నిలిపివేసిన విద్యార్థులు, ఉద్యోగులు, వయోజనులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ విజ్ఞప్తి చేసింది.

# గ్రామ స్థాయిలో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలి

### గార్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్



**తొలి సమయం మహబూబాబాద్, 20జూలై 2026**
గ్రామ స్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు బాధ్యతాయుతమైన, నాణ్యమైన సేవలు అందించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పోలీసు సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన గార్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు ఫైళ్లు, పెండింగ్ కేసుల పురోగతి, మాల్ఖానా, రిసెప్షన్, రికార్డుల నిర్వహణతో పాటు స్టేషన్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తును చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, వారి విధుల నిర్వహణ, సమస్యలు, పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్లతో (లు) ప్రత్యేకంగా మాట్లాడి, తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తున్నారా, గ్రామాల పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారా, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువతతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు.గ్రామాల్లో గంజాయి రవాణా, మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై నిరంతర నిఘా ఉంచాలని, అనుమానాస్పద సమాచారం అందిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో సమర్థవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ప్రతి పోలీసు సిబ్బంది తమ విధులను ఉద్యోగంగా కాకుండా ప్రజాసేవగా భావించి అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరిస్తూ, స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని, ఫిర్యాదులను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బీట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, మత్తు పదార్థాల వ్యాపారుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, మహిళలు, చిన్నారుల భద్రతపై గ్రామస్థులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, క్రమశిక్షణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ డా. శబరీష్, ప్రతి అధికారి, పోలీసు సిబ్బంది జట్టు భావనతో పనిచేస్తూ జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

### 90 ప్రాంతాల్లో ప్రత్యేక దాడులు..
### 10 కేసులు నమోదు..
### రూ.3.59 కోట్ల విలువైన పత్రాలు స్వాధీనం



**తొలి సమయం మహబూబాబాద్, 20 జూలై 2026**
మహబూబాబాద్ జిల్లాలో అక్రమ వడ్డీ వ్యాపారం, లైసెన్స్ లేకుండా చిట్టీల నిర్వహణపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు సోమవారం మహబూబాబాద్ సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు (రైడ్స్) నిర్వహించారు.ఈ తనిఖీల్లో సీఐలు, ఎస్ఐలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, అధిక వడ్డీలకు అక్రమంగా రుణాలు ఇస్తూ రుణగ్రహీతల నుంచి షూరిటీ పేరుతో ఖాళీ చెక్కులు, భూముల అసలు పత్రాలు, ఇతర విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని సోదాలు చేపట్టారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా చిట్టీలు నిర్వహిస్తూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్వాహకులపై కూడా దాడులు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 90 ప్రాంతాల్లో నిర్వహించిన ఈ ప్రత్యేక సోదాల్లో 10 మంది నిందితులపై 10 కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 3.59 కోట్ల విలువైన 266 ఆస్తి, రుణ సంబంధిత పత్రాలను పోలీసులు స్వాధీనం (సీజ్) చేసుకున్నారు.అక్రమ వడ్డీ వ్యాపారం, అనుమతి లేని చిట్టీల నిర్వహణ, రుణగ్రహీతలను బెదిరించి ఖాళీ చెక్కులు, ఆస్తి పత్రాలు తీసుకోవడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమ వడ్డీ వ్యాపారులు లేదా లైసెన్స్ లేని చిట్టీల నిర్వాహకుల వల్ల ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా జిల్లా పోలీసు అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్. తిరుపతి రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్‌కు టియుడబ్ల్యూజె (హెచ్-143) జర్నలిస్టుల ఘన సన్మానం



**తొలి సమయం కొత్తగూడ 20 జూలై 2026**
కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బానోత్ రూప్ సింగ్ను టియుడబ్ల్యూజె (హెచ్ –143) జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, స్వీట్లు తినిపించి అభినం దనలు తెలియజేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి బానోత్ రూప్ సింగ్ అంకితభావంతో పనిచేసి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆకాంక్షిం చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయా లని కోరుతూ ఆయనకు తమ సంపూర్ణ సహకారం ఉంటుం దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, టియుడబ్ల్యూజె (హెచ్ –143) జర్నలిస్ట్ యూని యన్ అధ్యక్షుడు సాదుల రాజు, ప్రధాన కార్యదర్శి మైదం శ్రీనివాస్, బూర వెంకటేశ్వర్లు, దేవులపల్లి రాజేష్, మంచికట్ల రాము, రహమాన్, గౌస్, వెంకన్న, కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడు దాస్యం

### - సురేంద్రబాబును పరామర్శించిన సీనియర్ జర్నలిస్టు పసుమర్తి లక్ష్మణరావు



**తొలి సమయం, ఇల్లందు;జులై, 20:**
ఇల్లందుకు చెందిన అక్షరకలం దినపత్రిక పాత్రికేయుడు దాస్యం సురేంద్రబాబు ఇటీవల కొత్త బస్టాండ్ సమీపంలో స్కూటర్ స్కిడ్ కావడంతో ఎడమ కాలి పాదానికి ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్టు, మాజీ ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జిల్లా మెడికల్ అసోసియేషన్ నాయకుడు పసుమర్తి లక్ష్మణరావు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ, ప్రమాదం జరిగినప్పటి నుంచి రెండు నెలలుగా చికిత్స పొందుతున్న తనను ప్రత్యేకంగా ఇంటికి వచ్చి పరామర్శించిన పసుమర్తి లక్ష్మణ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు వచ్చిన మీ వార్త పాత్రికేయునికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.పాత్రికేయులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే స్పందించి అండగా నిలిచే మంచి మనసున్న వ్యక్తి పసుమర్తి లక్ష్మణరావు అని సురేంద్రబాబు కొనియాడారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ తనను పరామర్శించేందుకు సమయం కేటాయించినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయనకు దేవుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# నిరుద్యోగ యువకులకు శుభవార్త.. 22న జాబ్ మేళా



**తొలి సమయం మహబూబాబాద్, 20 జూలై 2026**
నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ (బుధవారం) జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా ద్వారా శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో మహబూబాబాద్, కేసముద్రం, తానంచెర్ల, మరిపెడ, దంతాలపల్లి, కురవి, నెల్లికుదురు, బయ్యారం, చిన్నగూడూరు ప్రాంతాల్లో పనిచేసేందుకు అర్హత కలిగిన పురుష అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.అభ్యర్థులు గరిష్ఠంగా 30 సంవత్సరాల వయస్సు కలిగి ఉండడంతో పాటు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 22న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాకు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, బయోడేటా (రెజ్యూమే)తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**తొలి సమయం కొత్తగూడ 20 జూలై 2026**



గూడూరు మండలం బొల్లేపల్లి గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రావుల యాకుబ్ రెడ్డి (48) ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, యాకుబ్ రెడ్డి సోమవారం తెల్లవారుజామున తన ఇంటి వరండాలో ఉన్న ఇనుప పైపుకు లుంగీ, తువాలుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే స్పందించినప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిసింది.మృతుడి భార్య రావుల రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు, యాకుబ్ రెడ్డి కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత కారణాలతో తీవ్ర మానసిక ఆందోళనకు గురై క్షణికావేశంలో ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై గూడూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన చెప్పారు. అనంతరం చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు.ఈ ఘటనతో బొల్లేపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆకస్మికంగా మృతి చెందిన వజ్జా సుమకు ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళి



**తొలి సమయం, టేకులపల్లి; జులై, 20:**
టేకులపల్లి మండలం శంభునిగూడెం గ్రామపంచాయతీకి చెందిన వజ్జా సుమ ఆకస్మికంగా మృతి చెందడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కనకయ్య, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. వజ్జా సుమ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, శంభునిగూడెం సర్పంచ్ భట్టు శివ, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి ట్రాక్టర్ నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**తొలిసమయం, సుజాతనగర్, జులై 20 :**



మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ ఏడాది ఏప్రిల్ 29న రాత్రి సుజాతనగర్ ఎస్ఐ ఎం. రమాదేవి ఆధ్వర్యంలో నాయకులగూడెం వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో ములకలపల్లి మండలానికి చెందిన రవ్వా వినోద్ మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో అతని శరీరంలో 210 మి.గ్రా./100 మి.లీ. ఆల్కహాల్ ఉన్నట్లు నమోదైంది.దీంతో మోటార్ వాహనాల చట్టం సెక్షన్185 కింద కేసు నమోదు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది.ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. రమాదేవి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దంతాలపల్లి అంబేద్కర్ కూడలిలో గుంతలు పూడ్పించిన ఎస్సై రవికుమార్

- ప్రజల ఇబ్బందులు తీర్చిన పోలీస్ అధికారి





**తొలి సమయం-దంతాలపల్లి జులై 20:**
మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎన్.హెచ్-563 జాతీయ రహదారిపై ఉన్న లోతైన గుంతలను స్థానిక ఎస్ఐ రవికుమార్ చొరవతో పూడ్పించారు. వర్షాల వల్ల గుంతల్లో నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులకు, ఇతర వాహనాలకు రాకపోకలు ఇబ్బందిగా మారడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండేది. దీన్ని గుర్తించిన ఎస్ఐ రవికుమార్ వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో ట్రాక్టర్ ద్వారా మట్టి, మోరం పోయించి గుంతలను పూడ్పించారు. ఈ చర్యను స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షిస్తూ ఎస్ఐ రవికుమార్ పై ప్రశంసలు కురిపించారు. ప్రజా సమస్యలపై పోలీసులు ఇలా స్పందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపారులు, రైతులకు పరిశుభ్రమైన వాతావరణమే లక్ష్యం

**మార్కెట్ యార్డ్ పరిశుభ్రతపై ఏఎంసీ చైర్మన్ లాల్ సింగ్ ప్రత్యేక దృష్టి**

**పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించిన ఏఎంసీ చైర్మన్**

**తొలిసమయం, కొత్తగూడెం, జూలై 20 :**



రైతులు, వ్యాపారులు నిత్యం రాకపోకలు సాగించే మార్కెట్ యార్డును, మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. చిన్న చినుకు పడిన ఎగువ నుండి వచ్చే వరద నీటి ప్రవాహంతో మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతమంత చిన్నపాటి పిల్ల కాలువలా మారి వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాక, మార్కెట్ యార్డులోని దుకాణాలకు వెళ్లేందుకు దారి కూడా లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలో చైర్మన్ లాల్ సింగ్ నాయక్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించడంతో పాటు డ్రైనేజీల శుభ్రపరచడం, పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త సేకరణ వంటి పనులను వేగవంతం చేయాలని సంజయ్ నగర్ సర్పంచ్ తాటి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. కాగా సోమవారం మార్కెట్ యార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమలు, ఈగలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని మార్కెట్ యార్డ్ సిబ్బందిని ఆదేశించారు. రైతులు తమ పంటలను విక్రయించేందుకు వచ్చే సమయంలో




ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం తమ ప్రధాన బాధ్యత అని చైర్మన్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డు పరిశుభ్రంగా ఉంటే రైతులతో పాటు వ్యాపారులకు కూడా అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. పరిశుభ్రమైన మార్కెట్ యార్డు ద్వారా మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏఎంసీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి, ఏఎంసీ సిబ్బంది, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐఎస్ఎఫ్ డిమాండ్ నూతన కళాశాల కమిటీ ఎన్నిక**



**తొలిసమయం, కొత్తగూడెం, జూలై 20 :**
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 23 మంది సభ్యులతో ఏఐఎస్ఎఫ్ నూతన కళాశాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా షేక్ ఇస్మాయిల్, కార్యదర్శిగా బి. నిఖిల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ వంశీ, మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు దినేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసతులు కరువు... విద్యార్థుల అవస్థలు

- శిథిలావస్థలో భోజనశాల ఆరుబయటే అన్నం తింటున్న గిరిజన విద్యార్థులు
- సిబ్బంది కొరతతో అపరిశుభ్రంగా మారిన గురుకులం...
- నిరుపయోగంగా క్రీడా సామగ్రి

**తొలి సమయం కొత్తగూడ 20 జూలై 2026**
ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచలోని బాలుర గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు కనీస సౌకర్యాల లేమితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వసతుల కొరత, సిబ్బంది లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణం, శిథిలావస్థలో ఉన్న భోజనశాల వంటి సమస్యల మధ్య విద్యార్థులు చదువును కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఈ గురుకులంలో చేరిన విద్యార్థులు, మెరుగైన విద్య కోసం వచ్చినప్పటికీ కనీస సౌకర్యాలుకూడాలేకఇబ్బందులుపడుతు న్నారు. విద్యాభ్యాసంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన విద్యాసంస్థలో సమస్యలే స్వాగతం పలుకు తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శిథిలావస్థలో భోజనశాల... నేలపైనే భోజనం**
గత విద్యాసంవత్సరంలో 575 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఏడాది వారి సంఖ్య 580కు చేరింది. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోజనశాల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న డైనింగ్ హాల్ శిథిలావస్థకు చేరుకోవడంతో అందులో భోజనం చేసే పరిస్థితి లేక విద్యార్థులు ప్రతిరోజూ ఆరుబయట నేలపైనే కూర్చొని భోజనం చేస్తున్నారు. వర్షాలు పడితే మరింత ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయని విద్యార్థులు




చెబుతున్నారు.

**సిబ్బంది కొరతతో అపరిశుభ్ర వాతావరణం**
పాఠశాలలో అవసరమైన స్థాయిలో అటెండర్లు, శానిటేషన్ సిబ్బంది లేకపోవడంతో వసతిగృహాలు, తరగతి గదులు, పాఠశాల ఆవరణ పరిశుభ్రత పూర్తిగా దెబ్బతింది. చెత్త పేరుకుపోవడం, మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య భయంతో జీవిస్తున్నారు. మొత్తం 580 మంది విద్యార్థులకు కేవలం 24 మరుగుదొడ్లు మాత్రమే ఉండటంతో తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోంది.

**విద్యార్థులే భోజనం వడ్డించే పరిస్థితి**
సిబ్బంది కొరత కారణంగా భోజ నాల వడ్డింపు బాధ్యతలు కూడా కొంతమంది విద్యార్థులే నిర్వర్తించాల్సి వస్తోందని సమాచారం. వంటశాల కూడా ఇరుకుగా ఉండటంతో వంట సిబ్బంది చాలీచాలని గదుల్లోనే వంటలు చేయాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితులు ఆహార నాణ్యతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తుప్పు పట్టి పాడవుతున్న క్రీడా సామగ్రి**
విద్యా ర్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొం దించేందుకు ప్రభుత్వం పంపిం చిన క్రీడా సామగ్రి విని యోగం లేక నిరుపయోగంగా పడి వుంది. సరైన శిక్షణ, పర్య వేక్షణ లేకపోవడంతో క్రీడా పరికరాలు తుప్పు పట్టి పాడవుతు న్నాయి. దీంతో క్రీడల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు కూడా సాధనకు దూరమవుతున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాలు లేక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారు తోంది.

**విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన**
అపరిశుభ్రమైన వాతావరణం, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం, శిథిలావస్థలో ఉన్న భవనాలు, కనీస సౌకర్యాల లేమి వంటి సమస్యలు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయనిపలువురుఅభిప్రాయపడుతు న్నారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు కోరుతున్నారు.

**తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
పాఠశాలలో కొత్త భోజనశాల నిర్మాణం, అదనపు మరుగుదొడ్ల ఏర్పాటు, ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టుల భర్తీ, పరిశుభ్రత నిర్వహణకు ప్రత్యేక చర్యలు, క్రీడా సామగ్రిని వినియోగంలోకి తీసుకురావడం వంటి అంశాలపై ప్రభుత్వం,



గురుకుల విద్యాసంస్థల అధికారులు వెంటనే స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు కోరుతున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పించినప్పుడే గురుకుల విద్య లక్ష్యం నెరవేరుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల వివరణ**
పాఠశాలలో కొత్త భోజనశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఉన్నతాధికారులకు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. అలాగే సిబ్బంది కొరత, ఇతర సమస్యలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది.

# రోడ్డు ప్రమాదాల బాధితులకు పరిహారం అందించుటలో సంబంధిత శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలి

- జిల్లా రెవెన్యూ అధికారిని టిఏవి నాగలక్ష్మి

**తొలి సమయం జూలై 20**
సోమవారం కలెక్టరేట్ జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో జిల్లాస్థాయి హిట్ అండ్ రన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడడంతో పాటు ప్రమాద బాధితులకు సహాయం చేసి పౌరులకుప్రోత్సహించేందుకు హిట్ అండ్ రన్ మోటారు వాహన ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపు పథకం కింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి ఈ పథకం వర్తింపచేయాలని, సూచించారు, అందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని తెలిపారు, ఈ పథకం కింద మరణించిన వారికి 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేల పరిహారం కేంద్ర ప్రభుత్వం నుండి అందించడం జరుగుతుందని అన్నారు,అలాగే రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఎం.ఓ.ఆర్. టి. హెచ్ ఆధ్వర్యంలో పీఎం రాహత్, పిఎం రాహ్ వీర్ పథకాలను అమలు చేస్తుంది. ఈ రెండు పథకాల ప్రధాన ఉద్దేశం గోల్డెన్ అవర్ లో రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించి ప్రాణాలను రక్షించడం, ప్రజల్లో మానవత్వాన్ని బాధ్యతాయుతమైన స్పందనను పెంపొందించడం ఎం రాహత్ పథకం రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను లక్షల



వరకు ఉచిత క్యాష్ లెస్ వైద్యం లేదా ప్రమాదం జరిగిన తేదీ నుండి గరిష్ట ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స అందించబడుతుంది. పీఎం రాహత్ ముఖ్యాంశాలు 1.5 లక్షల వరకు ఉచిత క్యాష్ లెస్ వైద్యం, లేదా ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స, ప్రభుత్వం గుర్తించిన ఎంపానెల్ట్ ఆసుపత్రుల్లో చికిత్స, పీఎం రాహ్ వీర్ పథకం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందిన బాధితులకు గోల్డెన్ అవర్ లో సహాయం చేసి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చేసిన వ్యక్తిని రాహ్ వీర్ గా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రూపాయలు 25వేల నగదు ప్రోత్సాహం అందజేస్తుంది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఈ.దర్ ఎలక్ట్రానిక్ డీటెయిల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ ద్వారా నమోదు చేసి పోలీసు శాఖ, రవాణా శాఖ, ఆరోగ్యశాఖ, ఆసుపత్రులు, బీమా సంస్థలు మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన చర్యలను వేగవంతంగా చేపడుతాయి రోడ్డు ప్రమాద బాధితులకు చూసిన వెంటనే భయపడకుండా సహాయం చేయండి. సమయానికి అందించిన సహాయం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. గోల్డెన్ పవర్ లో అందించే సహాయం ఒక ప్రాణాన్ని కాపాడుతుంది రోడ్డు ప్రమాద బాధితుడికి వెంటనే సాయం చేయండి 112/10/108 కు సమాచారం అందించండి. మీరు కూడా ఒక రాహ్ వీర్ అవ్వండి అని జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి తెలిపారు. ఏదైనా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సకాలంలో రక్షించిన వారికి నగదు ప్రోత్సహకంగా పీఎం రహత్ పథకం కింద 25 వేల రూపాయలను అందజేయడం జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని (19) పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలు కేసు వివరాల గురించి ఈ డార్ డిస్టిక్ మేనేజర్ సిహెచ్.శ్రావణి, వివరించారు,ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు రాజేశ్వరి, గణేష్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, రవాణా శాఖ అధికారి బి.శంకర్ , పోలీస్ విభాగం అధికారి ఉపేందర్ రావు,కలెక్టరేట్ సూపర్డెంట్ రాజేష్, ఎన్ఐసి ఈ డార్ మేనేజర్ సిహెచ్. శ్రావణి, యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన కుమ్మర సంఘం కార్యవర్గానికి ఘన సన్మానం

**జిల్లా అధ్యక్షులు సుగురు రాములుజిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు పెబ్బేరు మండల అధ్యక్షులు సూర్యవంశం హర్షవర్ధన్**

**తొలి సమయం పెబ్బేరు జూలై 20**
నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులకు ఆదివారం పెబ్బేరు కుమ్మర సంఘం కమిటీ హాల్ లో ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు సుగురు రాములు ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు, గౌరవ అధ్యక్షులు. సూర్యవంశం వెంకటస్వామి. స్టీరింగ్ కమిటీ సభ్యులు బుద్ధారం నరసింహ. బొడ్డుపల్లి నరసింహ. పెబ్బేరు మండల అధ్యక్షుడు. సూర్యవంశం హర్షవర్ధన్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం నాగన్న.ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి. స్వీట్లు పంచి జిల్లా నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు. సుగురు రాములు. మాట్లాడుతూ. పూర్వకాలం నుంచి చేతి వృత్తిపరంగా బతికే వాళ్ళు ఇప్పుడు కాలానికి అనుగుణంగా మట్టిపాతులను పక్కకు పెట్టి స్టీల్ పాత్రలు సిల్వర్ పాత్రలు వాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం దృష్టికి మన కులస్తుల సంఖ్య చూపించి. కార్పొరేషన్ల ద్వారా పూర్వం లాగే మట్టి పాత్రలను తయారు చేసే యంత్రాలను. కులస్తులకు ఇప్పించి కాలానికి అనుగుణంగా మట్టి పాత్రలు తయారుచేసే శిక్షణలు ఇప్పించే మార్గం చేస్తామని మరియు కార్పొరేషన్ల లోన్లు ప్రతి ఒక్కరికి వచ్చేలా సహకరిస్తామని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు. మాట్లాడుతూ. కుమ్మర కులస్తులు ఐక్యతతో పోరాడితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. మనం చేసే కుండా మానవుడు పుట్టినప్పుడు. మాగి ముంత కావాలి. మనిషి చనిపోయినప్పుడు. తలగోరి కొట్టడానికి కుండ కావాలి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం. పోరాటం చేద్దాం. సామాజిక కార్పొరేషన్లకు మంజూరు చేసే విధంగానే కుమ్మర కులానికి కార్పొరేషన్ చైర్మన్ గా ఏర్పాటు చేసి కుమ్మర్లకు నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో. వనపర్తి రూరల్ మండల అధ్యక్షుడు శివ. పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు సురేష్ . సుగూరు గ్రామ అధ్యక్షుడు శివ పెబ్బేరు సంఘం ప్రధాన కార్యదర్శి. కె పరుశరాముడు. కె.శ్రీనివాసులు. పామాపురం ఉప సర్పంచ్ శ్రీనివాసులు.కుమ్మర సంఘం నాయకులు. వెంకటస్వామి. నరేందర్. కర్ణ. తేజ. మహేష్. రమేష్. బుచ్చన్న. నాగన్న. యూత్ సంఘం సభ్యులు. ధర్మ తేజ. రవి. రామ కృష్ణ. పవన్, శ్రీరాజ్, చింటూ, శేఖర్. బన్నీ. పాల్గొన్నారు.

## పాతపల్లిలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**డ్రగ్స్‌కు దూరం.. సురక్షిత గ్రామమే లక్ష్యం**

**పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్**

**తొలి సమయం పెబ్బేరు జులై 20**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో ఆదివారం డ్రగ్స్ నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచి చైతన్య భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ మహ మ్మారిని తరిమేద్దాం.. గ్రామాన్ని రక్షిద్దాం అంటూ ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల బారిన పడ కుండా యువత అప్రమత్తంగా ఉండాలని, కుటుంబ సభ్యులు కూడా పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాన్ని డ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహ కరించాలని కోరారు. అలాగే శాంతిభద్రతల పరి రక్షణలో ప్రజల



భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొ న్నారు. రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం కారణంగా జరిగే ప్రమాదాలను నివా రిం చాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు,ప్రజాప్రతినిధులు పాల్గొని డ్రగ్స్ నిర్మూలన కు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రంగాపురం గ్రామంలో 98శాతం సర్ ప్రక్రియ పూర్తి.. బిఎల్‌ఏ దారపోగు వెంకటేష్

**తొలి సమయం పెబ్బేరు జూలై 20**
పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ 98శాతం పూర్తయిందని ఎస్సీ సెల్ మండల నాయకులు, బిఎల్ఏ దారపోగు వెంకటేష్ తెలిపారు. రంగాపురం గ్రామంలో మొత్తం 2800 మంది ఓటర్లు ఉండగా, అందరి వివరాల డిజిటలైజేషన్



పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బి.రామచంద్ర రెడ్డి సూచన మేరకు ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని బిఎల్ఏ దారపోగు వెంకటేష్ తెలిపారు. రంగాపురం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ () ప్రక్రియ 98శాతం పూర్తి చేసిన బూత్ లెవెల్ ఆఫీసర్లు (), బూత్ లెవెల్ ఏజెంట్ () దారపోగు వెంకటేష్ లను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఫోన్ చేసి అభినందించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదయ్యేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే సర్ ప్రక్రియలో 98శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసుకున్న మొదటి గ్రామంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

తొలి సమయం

మంగళవారం । 21 । జూలై । 2026

## కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు సుగూరు రాముకు సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక



తొలి సమయం, వనపర్తి జూలై 20

కుల సంఘాలు బలోపేతం కావాలి బీసీ లలో చైతన్యం కలగాలి.మట్టిలో మాణిక్యాలు కుమ్మరులు.కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు సుగూరు రాముకు సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక.వనపర్తి జిల్లా శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన సూగూరు రాముకు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతంలో వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ నూరుకు పైగా ఉన్న బీసీ సంఘాల నాయకులుచే ఎన్నిక కాబడ్డ అధ్యక్ష కార్యదర్శులు అందరూ బిసి నినాదంతో సంఘాలను బలోపేతం చేస్తూ, రాబోయే కాలంలో బీసీ చైతన్యం కోసం పాటుపడాలని, అన్ని సంఘాలు కలిసికట్టుగా బీసీలను ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేస్తూ యువతను విద్యాభివృద్ధి వైపు మళ్ళించాలని, వారే రేపటి చైతన్యానికి నాంది కాగలరని ఈ సందర్భంగా తెలిపారు.సూగూరు రామును అభినందించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, బిజెపి నాయకులు రవి, రిటైర్డ్ ఉద్యోగి నరసింహులు, రాజనగరం రామస్వామి, శివకుమార్, జయ రాములు, చందు యాదవ్, రాము, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిలో ఓటు హక్కు కీలకం. నిరంజన్ రెడ్డి



తొలి సమయం, వనపర్తి, జూలై 20

అర్హులైన ఓటర్స్ తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలి.సర్(ఓటర్ జాబితా సవరణ) విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి పిలుపు. అర్హులైన ఓటర్లు ప్రజాస్వామ్య వ్యవస్థకు స్ఫూర్తిగా నిలుస్తారు.అర్హులైన ఓటర్ల నమోదు తుది జాబితాలో ఖచ్చితంగా ఉండేవిధంగా కృషి చేయాలన్నారు బి.ఆర్.ఎస్ నాయకులకు,కార్యకర్తలకు సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.వనపర్తి మండలంలో రాజపేట, రాజపేట తాండ, కడుకుంట్ల, పెద్దగూడెం, పెద్దగూడెం తండా, క్రిష్ణగిరి, నాచహల్లి, సవాయిగూడెం, గ్రామాలలో సర్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి బి.ఎల్.ఓ,బి.ఎల్. ఏలకు పలు సూచనలు చేశారు.గౌరవ నిరంజన్ రెడ్డి గారి వెంట కె.మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ధర్మ నాయక్, దేవర్ల.నరసింహ,మాధవ్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి,శంకర్ నాయక్, సుదర్శన్ రెడ్డి, నాగవరం నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపు



తొలి సమయం,ఇల్లందు;జూలై, 20:

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప బహిరంగ సభను ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఇల్లందు మండలం పోచారం పంచాయతీ పరిధిలోని పోచారం, అమర్‌సింగ్ తండా గ్రామాల్లో సోమవారం వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కవులు, కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు నివాళులర్పించి సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పోచారం కార్యదర్శి తుడుం శ్రీను, పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, ఉపసర్పంచ్ కోడి పాపయ్య, రాజాలు, ఏకిమ్స్ అధ్యక్షుడు లక్ష్మ, వార్డు సభ్యుడు లక్ష్మ, పీవైఎల్ కార్యదర్శి లక్ష్మణ్, పీవైఎల్ అధ్యక్షుడు సురేష్, మహేందర్, వెంకన్న, రాంచంద్, వాంకుడోతు రవి, మాజీ ఉపసర్పంచ్ లింగ, వార్డు సభ్యురాలు పార్వతి, బాధవత్ వీరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



తొలి సమయం, ఇల్లందు;జూలై, 20:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్ & ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ () నూతన జిల్లా కమిటీ ఎన్నికలు ఇల్లందులోని ఎంఆర్జీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్, ఈవెంట్ ఆర్గనైజర్స్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి వృత్తి అభివృద్ధి, సంక్షేమం, పరస్పర సహకారం, కళాకారుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ సంఘం పనిచేస్తోంది.ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఏ. శ్రీకాంత్ (ఇల్లందు), ప్రధాన కార్యదర్శిగా కంచర్ల ప్రవీణ్ (పాల్వంచ), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శేఖర్ (ఇల్లందు), ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ (కొత్తగూడెం), కార్యదర్శులుగా రమేష్ (పాల్వంచ), అశోక్ (ఇల్లందు), కోశాధికారిగా భాను (పాల్వంచ), ప్రచార కార్యదర్శులుగా రాధిక (కొత్తగూడెం), పావని (పాల్వంచ), గౌరవాధ్యక్షుడిగా దండు సారయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియను సీనియర్ డాన్స్ మాస్టర్ కడారి వెంకటేష్ పర్యవేక్షించారు. నూతన కమిటీ సభ్యులు జిల్లాలోని కళాకారుల సంక్షేమం, ఐక్యత, వృత్తి నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా డాన్స్, యాంకరింగ్, ఈవెంట్ రంగాలకు చెందిన కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# యూఏఈలో ఘనంగా బోనాలు

**ఏమి రేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు**

**ముఖ్య అతిథిగా కొత్త జైపాల్ రెడ్డి**






తొలి సమయం కరీంనగర్,జూలై 20:

విదేశాలలో కూడా బోనాలు, బతుకమ్మ వంటి సంప్రదాయ పండుగలు ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు పరిచయం చేయడం అభినందనీయమని మైత్రి గ్రూప్స్ వ్యవస్థాపకుడు కొత్త జైపాల్ రెడ్డి అన్నారు.దుబాయ్ లో ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ గడ్డపై తెలంగాణ ఆత్మను సజీవంగా నిలుపుతున్న ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు.యూఏఈలోని రాస్ అల్ ఖైమా మైత్రి ఫార్మ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దుబాయ్, అబుదాబి,షార్జాతో పాటు వివిధ ఎమిరేట్స్‌ల నుంచి సుమారు 400 మంది తెలంగాణ ప్రవాస భారతీయులు కుటుంబాల సమేతంగా హాజరై భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈటీసీఏ ఆధ్వర్యంలో వరుసగా నాలుగోసారి నిర్వహించిన ఈ వేడుకలో గౌరమ్మ పూజ, బోనాల సమర్పణ, కుంకుమార్చన, మహాహారతి, దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టు చీరలు ధరించిన మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ నిర్వహించిన ఊరేగింపు, ఒగ్గు డోలు మోతలు, పోతురాజుల విన్యాసాలు తెలంగాణ సంస్కృతిని విదేశీ నేలపై ఆవిష్కరించాయి.ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కిరణ్ కుమార్ పీచర, అధ్యక్షుడు జగదీష్ రావు మాట్లాడుతూ, విదేశాల్లో జన్మించిన భావితరాలకు తెలంగాణ పండుగల గొప్పతనాన్ని పరిచయం చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అనంతరం భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేసి, తెలంగాణ సంప్రదాయ వంటకాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విదేశాల్లో ఉన్నామనే భావన కలగకుండా స్వగ్రామంలో బోనాలు జరుపుకున్న అనుభూతిని ఈ కార్యక్రమం కల్పించిందని తెలంగాణ ప్రవాసులు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఎలిగేటి, ప్రధాన కార్యదర్శి రాణి కొట్ల, సంయుక్త కార్యదర్శి శేఖర్ గౌడ్ గుండవేని, కోశాధికారి తిరుమల్ రావు బీరెల్లి, మాజీ అధ్యక్షులు రాధారపు సత్యం, సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్ రావు, ఎస్.పీ. కస్తూరి, సురేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ ఆచారి, రఘు ఎలిగేటి, రాము కందుకూరి, సామ శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ పోలంపల్లి, కిరణ్ చెట్టిగారి, సారిక పీచర, మమత కస్తూరి, అన్నపూర్ణ, మౌనిక గౌడ్, మధు కుమార్, వనజ గోగుల, రనీషా, విపుల, స్వప్న, దీపిక తదితరులు, మహిళా విభాగ సభ్యులు, వాలంటీర్లు మరియు యూఏఈ నలుమూలల నుంచి వచ్చిన తెలంగాణ ప్రవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్‌కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి




తొలి సమయం, వనపర్తి, జూలై 20

నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ఎల్ నినో నిపుణుల కమిటీ అధ్యక్షుడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయం నందు ఎల్ నినో పరిస్థితులు,ఋతు సంబంధ పరిస్థితులు & ఇతర అభివృద్ధి కార్యకలాపాలు సమీక్షా సమావేశంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి & రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారు,ఎల్ నినో నిపుణుల కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, పాల్గొనడం జరిగింది.చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రజలు , రైతులు అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టి, వ్యవసాయ అధికారులుతక్కువ నీటితో పండే పంటలను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలి అని అన్నారు.వర్షపాతం తక్కువ ఉండటం వల్ల ప్రాజెక్టులలో నీళ్లు లేనందున సాగునీరు అందించే అవకాశం లేదు కావున వీలైనంతగా వరిని తగ్గించాలి అని రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎల్ నినో కారణంగా వ్యవసాయ పనులు లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికా రులను కోరారు. రైతులు పంటలు వేసి పంట బీమా పథకాలలో నమోదు చేసుకోవడం చాలా మంచిది అని తెలి పారు.శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలను పాటించడం వల్ల పంట నష్టాలను తగ్గించుకో వచ్చు అని.ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి అని అన్నారు.అన్ని శాఖల అధికారులతో ఎల్ నినో ప్రభావం , తగు జాగ్రత్తల గురించి ఆదేశించారు. ప్రకృతిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించవచ్చు,ఎల్ నినో ప్రభావాన్ని ధైర్యంగా, సమిష్టి కృషితో ఎదుర్కొని రాష్ట్ర అభివృద్ధిని కొనసాగిద్దాం అని అన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు,అన్ని శాఖల జిల్లా అధికారులు సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## సర్ ప్రక్రియలో బిఎల్ఓలు చురుకుగా పనిచేయాలి

## ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



తొలి సమయం, ఇల్లందు;జూలై, 20:

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పిలుపునిచ్చారు.ఇల్లందు నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ముందు జిల్లా సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ, యువజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా ప్రతి పోలింగ్ బూత్‌లో బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు.ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఎస్ఐఆర్‌పై ఎలాంటి సందేహాలు ఉన్నా బీఆర్ఎస్ బీఎల్ఏలు అందుబాటులో ఉండి నివృత్తి చేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడూ ఓటు హక్కును కోల్పోకుండా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన చోట బీఎల్‌వోలతో కలిసి సహకరించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడికి ఓటు హక్కు ప్రతి ఓటుకు రక్షణ అనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలకు సహాయపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య దల్‌సింగ్ నాయక్, లకావత్ దేవి నాయక్, గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్ యాదవ్, సత్తాల హరికృష్ణ, ఎంటెక్ మహేందర్, ఎస్కే చాంద్ పాషా, హరి గోపాల్ శర్మ, బీపీ నాయక్, కొంటు రవికాంత్, నెమలి నిఖిల్, మిర్జా బేగ్, వార రమేష్, మహిళా నాయకులు నెమలి ధనలక్ష్మి, నారాయణమ్మ, సులోచనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్

**ఆర్ బి ఎస్ కే డాక్టర్ సునీల్ కుమార్**



తొలి సమయం పెబ్బేరు జూలై 20

ఈ రోజు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 14 సంవత్సరం నుండి 15 సంవత్సరంల లోపు బాలికలందరికీ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ప్రతి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ వేస్తారు అలాగే పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఆర్.బి.ఎస్.కె డాక్టర్ టీ .సునీల్ కుమార్ సార్ గారు మరియు మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ సార్ గారుఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఫార్మ్ ఆఫీసర్ కుమారి, ఏఎన్ఎం శారద, లావణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక( గెస్ట్ ఫ్యాకల్టీ ) పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి జీవన్ కుమార్**

తొలి సమయం మరిపెడ జూలై 20



మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు 2026 – 27 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న అతిథి ఆధ్యాపక (గెస్ట్ లెక్చరర్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మరిపెడ కళాశాల ప్రిన్సిపాల్ టి జీవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% ఎస్సీ, ఎస్టీలు అయితే 50% మార్కులు కలిగి ఉన్నవారు అర్హులని సదురు సబ్జెక్టులో పీహెచ్డీ, నెట్, సెట్టు ఉత్తీర్ణులైన వారికి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది ఆసక్తి గలవారు ఈనెల 21వ తేదీ మంగళవారం వరకు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు ఖాళీల వివరాలు కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ 1, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈనెల 21వ తేదీ మంగళవారం లోగా కళాశాలలో నీరుగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు వివరాలకు 9989264145, 9951050013, సంప్రదించాలని పేర్కొన్నారు.

## మరిపెడ పీహెచ్‌సీ పరిధిలో విజయవంతంగా ఆల్బెండజోల్ టాబ్లెట్

**'మోపప్ డే'డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పూర్తి**

**స్కూల్, అంగన్‌వాడీ ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతమైన కార్యక్రమం**



తొలి సమయంమరిపెడ, జూలై 20:

మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ కోసం నిర్వహించిన 'మోపప్ డే' కార్యక్రమం సోమవారం విజయవంతంగా పూర్తైంది. వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, గత జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వివిధ కారణాలతో మాత్రలు తీసుకోలేకపోయిన విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందజేశారు.గత వారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో గైర్హాజరైన విద్యార్థులు ఎవరూ మిగలకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టిన వైద్యశాఖ బృందాలు మరిపెడ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలను సందర్శించి విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ప్రతి అర్హుడైన విద్యార్థికి మాత్ర అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించడంతో పాటు రక్తహీనత తగ్గించడంలో, పోషకాహార శోషణ మెరుగుపరచడంలో, శారీరక, మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్, హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, లక్ష్మీకుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది ఝాన్సీ, అఖిల, సతీష్, ఉపేంద్ర, ఏఎన్ఎంలు అనిత, సౌజన్య, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది చురుకుగా సహకరించి ప్రతి విద్యార్థికి మాత్రలు అందేలా కృషి చేశారు.

తొలి సమయం

మంగళవారం । 21 । జూలై । 2026

# దేశ విద్యా వ్యవస్థను సంక్షోభంలో నెట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం



**తొలి సమయం, వనపర్తి జూలై 20**

నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి సోనం వాంగ్ చుక్ చేసిన ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేయటం అరెస్టు చేయటం అప్రజాస్వామీకం సోనం వాంగ్ చుక్ అధినేత అభిజిత్ దీప్ కే న్యాయ పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతుకేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై రేమద్దుల గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేగి చెట్టు నిరంజన్ పార్టీ గ్రామ కార్యదర్శి గుంటి వెంకటయ్య జిల్లా అధ్యక్షులు భగత్ రైతు సంఘం పాన్గల్ మండల కార్యదర్శి వలెనమోని భాస్కర్ జిల్లా నాయకులు డి చంద్రశేఖర్ జిల్లా నాయకులు మీ ఖాజా మాట్లాడారు దేశంలో విద్యా వ్యవస్థను నాశనం చేసి నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన బిజెపి ప్రభుత్వం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేంద్ర విద్యా వ్యవస్థ విధానాలపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ విద్యావేత్త సామాజికవేత్త మేధావి సోనం వాంగ్ చుక్ దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామికమని నిరసన తెలియజేశారు అలాగే అధినేత అభిజిత్ దీప్ కే పై ఢిల్లీ పోలీసులు దాడి చేయడానికి ఖండించారు వారి న్యాయమైన పోరాటానికి పార్టీ ఎల్లవేళలా మద్దతు ఇస్తుందన్నారు రాబోయే కాలంలో ఆందోళన కార్యక్రమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ నాయకులు కార్యకర్తలు మల్లేష్ భాస్కర్ గౌడ్ ఇట్ట బాల్ రెడ్డి కమలాకర్ బాలయ్య కొమ్మ ప్రసాద్ ఈశ్వర్ బాలకృష్ణ లోడే శ్రీనివాసులు కాశయ్య పాల్గొన్నారు.

# రామానుజపురంలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**-130 మందికి బిపి షుగర్ పరీక్షలు ఉచిత మందుల పంపిణీ**



**తొలి సమయం – దంతాలపల్లి, జులై 20**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో, మెడికేర్ ఆస్పత్రి సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో గ్రామస్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బాలవికాస సంస్థ, మెడికేర్ ఆస్పత్రి కలిసి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. వాతావరణ కాలుష్యం, అపరిశుభ్రత, కలుషిత నీటి వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెడికేర్ ఆస్పత్రి చైర్మన్ రాములు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. రామానుజపురం గ్రామస్తులు తమ ఆస్పత్రికి చికిత్సకు వస్తే డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా ఉచిత పరీక్షలు చేస్తామని ప్రకటించారు. బాలవికాస ప్రతినిధుల ప్రకారం ఇప్పటివరకు సంస్థ 250కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి సేవలు అందించింది. ఈ శిబిరంలో సుమారు 130 మందికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసి వైద్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికేర్ ఆస్పత్రి సిబ్బంది సాయి, కీర్తి, శిరీష, బాలవికాస ప్రతినిధులు కందునూరి సుకన్య, మార్గం శోభారాణి, ఉప సర్పంచ్ మల్లం మౌనిక, వార్డు సభ్యుడు భిక్షం, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**ప్రభుత్వం అందిస్తున్న డైట్ మెనో ను పక్కాగా అమలు చేయాలి, ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలి**

**ప్రత్యేక అధికారులు, హెచ్ఓడిలు, తహసిల్దార్లు, షెడ్యూలు ప్రకారం వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 20**

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో వసతి గృహాల నిర్వహణ తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విభాగాల వసతి గృహాల నిర్వహణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న విద్యాసంస్థల ఆధునీకరణ, నూతన టెక్నాలజీ విధానం ప్రకారం విద్యా బోధనలు అందిస్తూ, రుచికరమైన, నాణ్యమైన డైట్ మోనోను అందజేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకు సాగుతుందని తెలిపారు, జిల్లాలో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, తదితర అన్ని వసతి గృహాలు పాఠశాలల్లో కచ్చితంగా ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని, అట్టి బాక్స్‌కి సంబంధిత హాస్టల్ ఇన్స్ట్రక్షన్ అధికారి వద్దనే ఉండాలని సూచించారు,షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు తహసీల్దారులు, సంబంధిత సంస్థ ప్రధాన అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలను సందర్శించి చేసి వారు వెళ్లే సమయాలలో పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, చేయాలని వారితో ఏకతంగా మాట్లాడాలని కలెక్టర్ సూచించారు, తద్వారా పిల్లల యొక్క అభిప్రాయాలు, అవుట్ పుట్ తెలుస్తుందని మరింత పకడ్బందీగా సేవలను అందించవచ్చని కలెక్టర్ తెలిపారు, అన్ని విద్యాసంస్థలలో పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు, వసతి గృహాల సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రత్యేక అధికారుల పనితీరుపై జిల్లా రెవెన్యూ అధికారినీ ప్రతి బుధవారం ప్రజా వాణి, ముఖ్యమంత్రి ప్రజా వాణి దరఖాస్తులు, సమాచార హక్కు చట్టం నివేదికలు, ప్రతి శుక్రవారం వసతి గృహాల నివేదికలను సమీక్షలు నిర్వహించి, అట్టి నివేదికలు , ఫోటోలు తనకు సమర్పించాలని, జిల్లా రెవెన్యూ అధికారి నాగలక్ష్మి నీ ఆదేశించారు,స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ, మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్, తరగతి గదులు, డైనింగ్ హాల్, ప్రదేశాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులకు కేటాయించిన విధులలో షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా విధులు నిర్వహించాలని, ఎస్ ఐ ఆర్ సవరణ డిజిటలైజేషన్ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లాకు కేటాయించిన లక్ష్యంలో చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఖచ్చితంగా ప్రతి దరఖాస్తులు పరిశీలించాలని, బూతు లెవల్ అధికారులతో, రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలలో పనిచేయాలని తెలిపారు, ప్రతి జిల్లా స్థాయి అధికారి వారి కార్యాలయ పరిధిలో ఆర్థిక, అకాడమిక్ కాలంలో తీసుకుంటున్న పనుల వివరాలు, రాబోయే రోజులలో చేపట్టే పనుల వివరాలను యాక్షన్ ప్లాన్ ప్రకారం ను లిఖితపూర్వకంగా తమకు సమర్పించాలని కలెక్టర్ జిల్లాలోని అన్ని విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.